తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 20 జనవరి 2025 | పేజీలు-20

## 30 యేళ్లుగా పేద ప్రజలకు
# సేవ చేస్తున్నాం

మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్
పదవి ఉన్నా లేకున్నా పేదలకు అండగా ఉంటా
దుబ్బాక ప్రజల రుణం ఎప్పుడు మరవలేను.
రాయపోల్, దౌల్తాబాద్ మండలాలలో పేదలకు దుప్పట్లు పంపిణి చేసిన
మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



## అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్,
# ఇందిరమ్మ ఇండ్లు అందించాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
లిరేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ
చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ పథకాలు అందించాలి
ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ
ఈనెల 21 నుంచి గ్రామసభలు ప్రారంభం.. గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి



**సంగారెడ్డి , జనవరి 19 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఆదివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లోని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు ఎంపీడీవోలు తహసిల్దార్లు నియోజకవర్గం ప్రత్యేక అధికారులతో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ వంటి పథకాలపై, ఈనెల 21 నుండి చేపట్టనున్న గ్రామసభలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్ అందించడంజరుగుతుందని,ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభ కి వచ్చి దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను - మిగతా2లో

## కాంగ్రెస్ పార్టీకి అది వెన్నతో పెట్టిన విద్య.. కేటీఆర్ సెటైర్లు





కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే సజీవసాక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని తెలిపారు. నిన్నటిదాకా సత్యసంధుడు, వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్‌లో ఉన్నపళంగా నేడు అవినీతిపరుడిగా, చెత్తనాయకుడిగా కనిపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని ఆయన ఎద్దేవా చేశారు.



# నిరంతరంగా రేషన్ కార్డులు పంపిణీ

- రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం
- పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు
- దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తాం
- ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దు
- గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్**

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జనవరి 26 నుంచి రాష్ట్రంలో 3 కొత్త పథకాలు షురూ అవ్వవనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. అన్నదాతలకు రైతు భరోసా పథకంతో పాటు రైతు కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా పథకంతో ఇక ఎంతోమంది ఎదురుచూ స్తోన్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కూడా అదే రోజు శ్రీకారం చుట్టునున్నారు. ఈ మేరకు.. గ్రామాల్లో సర్వేలు చివర స్టేజ్‌కు వచ్చాయి. - మిగతా3లో

# 30 యేళ్లుగా పేద ప్రజలకు సేవ చేస్తున్నాం

రాయపోల్ జనవరి 19 ప్రజా జ్యోతి:

పదవి ఎప్పుడు శాశ్వతం కాదు అని పదవి ఉన్న లేకున్నా పేద ప్రజలకు అండగా ఉండి చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూ రాజకీయాలలోనే ఉంటానని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సెన్ అన్నారు. ఆదివారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాలలో దాతల సహకారంతో పేద ప్రజలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 నుంచి దుబ్బాకలో నియోజకవర్గంలో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికి అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల మధ్యనే ఉంటున్నాను. కొందరు నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే వస్తారని కాని తాను మాత్రం దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖలలో పాలుపంచుకుంటున్నట్లు గుర్తు చేశారు. శాంతి లాల్ జైన్, ఉత్తమ్ జైన్ చంపాలాల్ జైన్ దూదారాం దేవాసి రాజ్ కుమార్ యాదవ్ దాతల సహకారంతో రాయపోల్ దౌల్తాబాద్ మండలాలలో 800 మంది పేదలు వృద్ధులు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలకు ఎలాంటి ఆపద వచ్చిన తాను అక్కడనే ఉంటు వస్తుండడంతో ఇంత స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. రాజకీయలకు ఎవరు ఎప్పుడు శాశ్వతం కాదని, ప్రజల మధ్యన ఉంటు వారి అభిమానలు ఉంటేనే జీవితం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. డబ్బులు ఉండగానే సరిపోదని ప్రజలలో గుర్తింపు ఉండాలని, ఇందుకోసం దాతాల సహకరంతో పాటు తనవంతు సహయంతో పేదలకు పలు రకాల సేవాలు చేస్తే ఎల్లప్పుడు ప్రజలు నాయకుడిగా గుర్తింపును ఇస్తారని సూచించారు. తాను ఏ పార్టీలో ఉన్న 30 యేళ్లపాటు పేదలను మరిచిపోలేదన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా గుర్తింపు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. తాను పది సంత్సరాల పాటు ఎమ్మెల్సీగా ఉండి నిత్యం ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి పేదల సమస్యల తెలుసుకుంటు వారి సమస్యల పరిష్కరమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తనకు ఇకపై ఎలాంటి పదవులపై ఆశలు లేవని



కేవలం పేదలకు అండగా ఉంటు వారి కష్టలను తీర్చి రుణం తీర్చుకుంటామన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసీఆర్ పేదల కోసం ప్రెశపెట్టిన పథకాలు ఇంటింటా తీసుకుపోయి ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలిపించుకోవాలని, ఇందుకోసం తాను కుడా గ్రామల్లో అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాయపోల్, దౌల్తాబాద్ మండలాల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రహీముద్దీన్, రాయపోల్ మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, ఎంపిటిసిలా ఫోరం మాజీ మండల అధ్యక్షులు బండారు దేవేందర్, రాయపోల్ మాజీ మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు సికిందర్, రాష్ట్ర యువజన నాయకులు హనుమంఢ్ల రాజిరెడ్డి, రాయపోల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు చింతకింది మంజూర్, మాజీ సర్పంచ్లు కరుణాకర్ స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి గల్ప దయాకర్ రెడ్డి మాదాస్ నవీన్ గౌడ్, కుమార్, బాల నరసింహులు, బుజ్జి, ఫణేంద్రం మాసన్ పల్లి రాజు ,తుడుం ప్రకాష్ ,యాదగిరి ,రాజారాం మధు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరంగా రేషన్ కార్డులు పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

ఆ ప్రక్రియలో భాగంలో.. పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు పొందినవారి జాబితాలు పొందుపరుస్తున్నారు. అయితే.. ఈ లిస్టుల్లో పేర్లు లేకపోవటంతో.. చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు ఎదురుచూసినా తమకు కొత్త రేషన్ కార్డులు రావేమో అని.. హైరానా



పడుతున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం స్పష్టత ఇచ్చారు. పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. పాత రేషన్ కార్డులు అలాగే ఉంటాయని క్లియర్ కట్‌గా చెప్పేశారు. దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తామని కూడా వివరణ ఇచ్చారు. ఇటవల చేసిన క్యాస్ట్ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగానే రేషన్ కార్డుల ప్రక్రియ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అయితే.. ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. మంత్రి ప్రకటనతో.. ప్రస్తుతం జాబితాల్లో పేర్లు లేనివారికి ఊరట లభించింది. కాగా రేషన్ కార్డు అర్హత ఉండి కూడా రాకుంటే.. సంబంధిత అధికారికి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు.

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర

తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీద్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్దారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని" చెప్పారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు అందించాలి

-మొదటిపేజీ తరువాయి



కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు కలెక్టర్ అధికారులు వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామాజిక ,ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆమె స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయాలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా చేసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందని చెప్పారు.ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇంటి యజమాని పేరు మహిళా అయి ఉండాలని, మహిళ యొక్క బ్యాంక్ ఖాతా నెంబరు ఆధార్ నెంబరు ను ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామసభల వద్ద ప్రజల కు మంచి నీరు, కుర్చీలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శంకర్పల్లి డిసెంబర్ 19( ప్రజా జ్యోతి )

19 సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం దోబీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి ఉద్యోగాలలో స్థిం౯పడిపోయారు. వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదిక పై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆనందంగా గడిపారు. 19 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదిక పై కలుసు కోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులు గా పని చేసిన కొందరు మాట్లాడుతూ19 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# జన్వాడ గ్రామ కురువ సంఘం-1 అధ్యక్షులుగా బొంగు మల్లేష్



శంకర్ పల్లి జనవరి 19( ప్రజా జ్యోతి)



శంకర్పల్లి మండల పరిధిలోని జనవాడ గ్రామంలో కురువ సంఘం-1ఎన్నిక నూతన కమిటీ కురవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ గా గ్రామం లో ఉన్న కురువ సభ్యులు కలసి బొంగు మల్లేష్ యాదవ్ ని అధ్యక్షుని గా నియమించారు, వైస్ ప్రెసిడెంట్ బి సాయికుమార్, కాట్నే శివకుమార్,కార్యదర్శి బోజిన మహేందర్, క్యాషియర్ జి శ్రీకాంత్, నిర్వాహకుడు బి రవీందర్, సలహాదారులు కె ఐయిలయ్య, బి యాదయ్య, ఈ రామచంద్ర,కే మల్లేష్, బి యాదయ్య, కురువ సంఘ పెద్దలు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని లోటు రాకుండా క్రమశిక్షణగా నడుచు కుంటామని సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జొన్నవాడ గ్రామ కురువ సంఘం సభ్యులకు పెద్దలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష డప్పులు, వేల గొంతుల బహిరంగా సభను విజయవంతం చేద్దాం





**- పరిగి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు**

పరిగి, జనవరి 19 (ప్రజాజ్యోతి):

మందకృష్ణ మాదిగ ఆద్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే 'లక్ష డప్పులు, వేల గొంతుల బహిరంగా సభను విజయవంతం చేయలని పరిగి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం పరిగి పట్టణము లోని యస్ గార్డెన్ లో విధి విధానాలను చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. పరిగి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగా సంఘాలు, మాదిగ మేదావులు, మాదిగ ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విద్యార్థి సంఘ నాయకులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు అందరూ పాల్గొని మీ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని వీలు కల్పించుకొని హాజరు కావాలని పరిగి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు కోరారు.

# అర్హులైన అందరికీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు తప్పనిసరి వస్తాయి..

**- తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి**

**- మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు 342 దరఖాస్తులు వచ్చాయి**

**- త్వరలో మండల వ్యాప్తంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తాం**

**- ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు తప్పనిసరి అందిస్తాం**



మనోహరాబాద్, జనవరి 19 ( ప్రజా జ్యోతి )

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించగా అందులో కొంతమంది 10 సంవత్సరాలుగా మీ సేవల ద్వారా రేషన్ కార్డులో తల్లిదండ్రుల పేర్లు ఉండి పిల్లల పేర్లు లేకపోవడంతో నమోదు చేసుకున్న రేషన్ కార్డులు 1243 దరఖాస్తులు వచ్చాయి. నూతనంగా నమోదు చేసుకున్న రేషన్ కార్డులు 342 దరఖాస్తులు అందాయని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుందని ఆదివారం విలేకరుల సమావేశంలో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రైతులు అధైర్య పడొద్దు పంట పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా పంట పండించేందుకు భూమి ఉన్న పండించలేకపోతున్న రైతుకు కూడా రైతు భరోసా వస్తుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఎవరైనా ఉంటే వారికి గ్రామ సభ ద్వారా అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు: ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 19 (ప్రజా జ్యోతి):

రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ వినియోగించుకున్న, మైనర్ డ్రైవింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేకున్నా, వాహనాలకు సరైన పత్రాలు లేని 18 వాహనాలు సీజ్ చేయడం జరిగింది అని ఎస్సై తెలిపారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి 1)ప్రతీ వాహన దారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి.. 2)నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపరాదు.. 3) మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదు ఇచ్చినచో రైడర్ మరియు ఓనర్ మీద కేసులు నమోదుచేస్తాం... 4) రాంగ్ రూట్ లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేసినచో కేసులు తప్పవు 5) వాహనాలపై ఉన్న పాత పెండింగ్ చలాన్స్ లు విధిగా క్లియర్ చేసుకోగలరు లేనిచో వాహనాలు సీజ్ చేయ బడుతాయని తెలిపారు. 6) ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ని ఎక్కించినచో కేసులు నమోదుచేసి ఆటో సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. 7) మద్యపానం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఇట్టి వాహనాల తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 21 నుంచి గ్రామసభలు ప్రారంభం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు....

- జారీ నిరంతర ప్రక్రియ, దరఖాస్తులు చేసుకోని వారు అర్జీలు పెట్టుకోవచ్చు
- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) ఆదివారం



మెదక్ మండలం పాతూర్ గ్రామంలో న్యూ రేషన్ కార్డ్ వెరిఫికేషన్ క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఇంతకుముందు జరిగిన సర్వేలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభలో వాళ్ళ చేత కొత్త దరఖాస్తులు తీసుకోబడుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వ బడుతుందని చెప్పారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/- రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంది. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్ జనవరి 19(ప్రజా జ్యోతి )

125 - గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో , అష్టైశ్వర్యాల తో జీవించాలన్నార అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ ,రాజేందర్ రెడ్డి ,బల్ రెడ్డి అవిజ హన్మంతు ,శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చెందాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి):



జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జారీ చేసిన ప్రకటనలో కలెక్టర్ నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ప్రజలు ఆందోళన చెందకుండా ఉండేందుకు కలెక్టర్ స్పష్టంగా తెలియజేశారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, మున్సిపాలిటీలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిరంతరంగ ప్రజా పాలన కేంద్రాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు కూడా ఈనెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాలను అమలు పరచడం జరుగు తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని గుమ్మల్ల సీతారాం రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

- జి ఎస్ ఆర్, ఎస్. పి .ఎల్. సీజన్-3సురంగల్ ప్రీమియర్ లీగ్

మొయినాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి )



చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం. అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెంగిన బీ జె పీ మండల కార్యదర్శి గుమ్మ ల్ల సీతారాం రెడ్డి, జి ఎస్ ఆర్, ఎస్. పి .ఎల్.సీజన్-3(సురంగల్ ప్రీమియర్ లీగ్). క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ లో 6 క్రికెట్ జట్లు. పాల్గొనగా అందులో ఫైనల్ మ్యాచ్ కు చేరుకున్న హైదరాబాద్ జట్టు, గుజరాత్ జట్టు హోరా హోరీగా తలపడగా హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి సాధించగా, గుజరాత్ జట్టు రెండో స్థానంలో నిలబడి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర నాయకులు సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి ,బీ జె పీ మండల అధ్యక్షులు మాదపురం శ్రీకాంత్ చేతుల మీదుగా విజేత జట్టు కెప్టెన్ ఎన్ మహేష్ రెడ్డి కి రు. 20వేల నగదు బహుమతి షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టు కెప్టెన్ బోర్ల సందీప్ కు రూ. పదివేలు నగదు షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత చాలా ఉందని తమ సమయాన్ని వృధా చేయకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని చెప్పారు. క్రీడారంగంలో రాణిస్తే యువతకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. యువత. చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ కోశాధికారి ప్రభు యాదవ్, బీజేవైయం సెల్ కన్వీనర్ ప్రశాంత్ గౌడ్, వినయ్ రెడ్డి, రాజుయాదవ్, బొర్ర జగన్, నారంరెడ్డి, గౌతమ్ రెడ్డి,శేఖర్ చారి, అంజన్ కుమార్,,జ్ఞానేశ్వర్,బ్యాగరీ వినోద కుమార్,కరూళ్ళ కన్నా, కె కిట్టు, మేకల మల్లేష్ యాదవ్, ఎర్రోళ్ల అనిల్,నిర్గులా ప్రశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆతిఫ్, ఆదిల్, ఈగ సాయి రెడ్డి, మల్లేష్ గౌడ్, సందీప్ రెడ్డి, ఎర్రోళ్ల రామచందర్, పవన్ రెడ్డి, అంజియదవ్,దురేష్ యాదవ్, శంభు యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి

**- వెంటనే అరెస్టు చేయాలి:ఎం ఆర్ పి ఎస్ కేటి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య**

**గద్వాల జనవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్టు చేసి, శిక్షించాలని ఎమ్మార్పీఎస్ కె టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ కే టి దొడ్డి మండలం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఘునాథం కు పిర్యాదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ కుల వర్గీకరణ పోరాటం జరుగుతున్న నేపథ్యంలో హక్కులు సాధించుకునే దిశగా ఉవ్వెవ్వుత్తున ఉద్యమం కొనసాగుతున్న సమయంలో జీర్ణించుకోలేని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి తేది18 జనవరి 2025 న పత్రిక ముఖంగా మాట్లాడుతూ, ఎస్సీ కుల వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ మాట్లాడితే కొట్టి చంపుతామని,మందకృష్ణ మాదిగపై కుట్రపూర్తిగానే బహిరంగ ప్రకటన చేసిన పసుల రామ్మూర్తి అరెస్టు చేసే దాకా ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గువ్వలదిన్నె అధ్యక్షులు కె మాశప్ప, సీనియర్ నాయకులు మసీదు తాయప్ప, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కేసారం గ్రామాలలో పారిశుద్ధం పారిశుభ్రత పాటించాలి

**- వాటర్ షెడ్ చైర్మన్ లాయక్ అలీ**



**మోమిన్ పెట్ జనవరి 19 (ప్రజా జ్యోతి)**

గ్రామాలలో పారిశుధ్యం పరిశుభ్రత పాటించాలని వాట ర్ షెడ్ చైర్మన్ లాయక్ అలీ పేర్కొన్నారు ఆదివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో నాబార్డ్ ఆధ్వర్యం లో పారిశుధ్యం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పరిశుభ్రత పాటించాలని సూచించారు రాష్ట్రం దేశం జిల్లా మండలం గ్రామాలలో ప్రజలు పారిశుద్ధం పరిశుభ్రత పాటించే విధంగా ఉండాలని ఆయన అన్నారు గ్రామం శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలకు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు గ్రామాలలో ప్రజలు ఎక్కడబడితే అక్కడ కాదు వంట చేసే వ్యర్థ పదార్థాలు కాలువలలో రోడ్ల పైన వేయకూడదని అన్నారు అలా వేస్తే గ్రామాలలో దోమలు ఈగలు ఎక్కువగా తయారయ్యి అనారోగ్యానికి గ్రామాల ప్రజలు గురి అవుతారని అన్నారు ఇంట్లో వాకిట్లో రోడ్లపైన చెప్తే కాగితాలను వేయకుండా చూసుకునే బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ నెంబర్ నర్సింలు గ్రామస్తులు చంద్రయ్య అనిల్ రాజు శ్రీనివాసు వాటర్ షర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పత్రికలు సామాన్యుల గొంతుగా నిలవాలి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి








**- నిజాన్ని నిర్భయంగా చూపించే దినపత్రిక ప్రజా జ్యోతి**
**- ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**
**- నైతిక విలువల పెంపుదల లో మీడియా పాత్ర కీలకం**
**- పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్**
**- ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**

**కల్వకుర్తి, జనవరి 19 (ప్రజా జ్యోతి):**

పత్రికలు సామాన్యుల గొంతుగా నిలవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజాజ్యోతి దినపత్రిక 2025నూతన సంవత్సర క్యాలెండరును హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ప్రజా జ్యోతి కల్వకుర్తి ఆర్సి ఇంచార్జ్ నరేష్ గౌడ్ కల్వకుర్తి ప్రింట్ మీడియా పాత్రికేయుల సమక్షంలో పలువురు ప్రజా ప్రతినిధులు చే ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పత్రికలు చాలా కీలకమని, పత్రికల ద్వారానే ప్రజలకుసమాచారం. చేరుతుందన్నారు. సమజాభివృద్ధకి మీడియా తమ వంతు బాధ్యతా రహితంగా పని చేయాలని సూచించారు. స్వీయనియంత్రణ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను పెంచు కోవడానికి పత్రికలు ప్రయత్నించాలనీ తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా చూపించే దమ్మున్న పత్రిక ప్రజా జ్యోతి నే అని అన్నారు. పాత్రికేయులు నిజాన్ని నిర్భయంగా రాసినప్పుడే పాత్రికేయ విలువలు పెరిగి ప్రజల ఆధార అభిమానాలు పొందుతారని పత్రిక రంగం బయట సమాజంలో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఎల్లప్పుడూ ముందు ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ నేటి సమాజంలో నైతిక విలువల పెంపుదల లో మీడియా పాత్ర కీలకమని కాలానికి అనుకూలంగా పత్రిక రంగాన్ని పెంపొందించాలి అన్నారు, పాత్రికేయులు ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా వార్తలు అందించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాస్వామ్యం వ్యవస్థలు మీడియా సంచలన సమాచారం వినోదానికి పరిమితం కాకుండా ప్రజలు ఆశిస్తున్న విజ్ఞానాన్ని ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ జెడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, గౌడ సంఘం జనరల్ సెక్రెటరీ నిరంజన్ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, కౌన్సిలర్లు చిగుళ్లపల్లి విజయలక్ష్మి, నీరు కంటి మంజుల రాఘవేందర్ గౌడ్, పాతలావత్ ఉమా, హనుమనాయక్, బిజెపి జిల్లా నాయకులు రాంభూపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ధనోజు నరేష్ చారి, పాత్రికేయ మిత్రులుశేఖర్, బాల జంగయ్య,ఉన్నారు.

## అనారోగ్యంతో సపాయి కార్మికుడు మృతి

**రాయపోల్ జనవరి 19 ప్రజా జ్యోతి**



అనారోగ్యంతో చికిత్స పొందుతూ సఫాయి కార్మికుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన దయ్యాల నర్సయ్య గత ఎనిమిది సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు ఉదయం నిద్ర లేచింది మొదలు గ్రామంలోని వీధులన్నీ శుభ్రం చేస్తూ ఇంటింటికి ట్రాక్టర్ సహాయంతో చెత్త సేకరణ చేస్తూ గ్రామం పరిశుభ్రంగా ఉంచడంలో వీరి సేవలు ఎనలేని. ప్రతినిత్యం మురికి చెత్తతో పోరాటం చేస్తూ తాము అనారోగ్యం బారినపడుతున్న ఎంతోమంది ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం. దయ్యాల నర్సయ్య కూడా రాయపోల్ మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూనే గత నాలుగైదు రోజుల నుంచి అనారోగ్యానికి గురయ్యాడు. శనివారం చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాడు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం మెరుగుపడకపోగా పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. కాగా నర్సయ్య కుటుంబం నిరుపేద దళిత కుటుంబం కావడంతో కేవలం సఫాయి కార్మికుడి జీతం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఎన్నో అష్ట కష్టాలు పడుతూ తన ఇద్దరు కూతుర్ల వివాహం చేసి కష్టాన్ని నమ్ముకుని బతుకు బండిని సాగిస్తున్నాడు. కుటుంబ యజమాని మృతి చెందడంతో నర్సయ్య కుటుంబానికి తీరని లోటు ఏర్పడింది. నర్సయ్య పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు కూడా డబ్బులు లేవని గ్రామస్తులు చందాలు వసూలు చేస్తున్నారు. కాబట్టి నర్సయ్య గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందాడు కాబట్టి వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీని సన్మానించిన

**- శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు: రామకోటి రామరాజు**
**- హిందూ సనాతన బోర్డే మా లక్ష్యం**




**రాయపోల్ జనవరి 19 ప్రజా జ్యోతి**

సనాతన బోర్డే మా లక్ష్యం అని ఆదివారం నాడు గజ్వేల్ లో హిందూధర్మ జాగృతి సంస్థ నిర్వాహకులు శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ ఆధ్వర్యంలో పిఠాది పతులు మరియు వందలాది భక్తులు హాజరై మహాసభను విజయవంతం చేశాను.ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి హిందువులో ఐక్యతను తీసుకొచ్చిన శ్రీ సద్గురు మహాదేవ స్వామిని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు శాలువా కప్పి సీతారాముల చిత్రం పటాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా సనాతన హైందవ శక్తి యొక్క గొప్పతనం, హైదవ సాంస్కృతిక సాంప్రదాయాలను అందులో ఉన్న సారాన్ని తెలియజేశారన్నారు.

# కామారెడ్డి లో చేసిన బీసీ డిక్లరేషన్ లో 1% మాత్రమే నిరుపేదలు ఉన్నారు.

- 42 శాతం అమలు పరచాలి
- దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జన గణలో బీసీలను చేర్చాలి
- కిలాసాపూర్ నుండి బీసీ ఆజాది సైకిల్ యాత్ర

**కూకట్ పల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి) :**

జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కిలాసాపూర్ నుండి బీసీ ఆజాది సైకిల్ యాత్ర మొదటి రోజు ఆదివారం తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బత్తుల సిద్దేశ్వర అధ్యక్షతన ప్రారంభించారు.సుమారు 22 కిలోమీటర్లు రాత్రి 6 గంటల వరకు పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో కామారెడ్డిలో డిక్లరేషన్ చేసినటువంటి 42 శాతం రిజర్వేషన్ అమలుపరచాలని, అర్థశాస్త్రమని కేవలం ఒక శాతం మాత్రమే దాంట్లో పేదలు ఉన్నారని, దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జన గణ లో చేర్చాలని, బీసీలు ఎన్నికల్లో ఐక్యంగా పోరాటం చేయాలని తీర్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వత సతీష్ కుమార్, అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, హిందూ బీసీ మహాసభ ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భక్తుల



రామ్ నర్సయ్య, కోశాధికారి చింతల వెంకటస్వామి, మీడియా ఇంచార్జ్ పంతుల మల్లయ్య, పటేల్ చాపపర్తి, కుమార్ గాడిగే, పర్వతం వెంకటేశ్వర్లు, తమ్ముడు బోయిన అర్జున్, మాదబోయిన కనకరాజు తదితరులు సైకిల్ యాత్రలో పాల్గొన్నారు.

# రైతులు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు గురించి మాట్లాడే నైతిక హక్కు నీకెక్కడది

- మీ పది సంవత్సరల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డ్ అయిన ఇచ్చారా...?
- ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి) :**

మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రైతులు, రేషన్ కార్డుల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు నీకెక్కడది. మీ పది సంవత్సరల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డ్ అయిన ఇచ్చారా హరీష్ రావు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ ఇస్తామన్నారు అయిన సిగ్గు లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లుడుతున్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రైతులు, ఉద్యోగాల భర్తీ విషయంలో హరీష్ రావు కి, కేటీర్ కి ఈ బిఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళు తున్నామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా




నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.

# కోకాపేట్ భూములను అమ్మింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా.

- కూకట్ పల్లి ఎమ్మెల్యేవి గురివింద గింజ మాటలు
- కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి

**బాలానగర్, జనవరి 19 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఎంతో ఆనందంగా జీవిస్తుంటే, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లడటం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. సంవత్సరం క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బేకార్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ బెస్ట్ పార్టీ అని ప్రజలే తీర్పును ఇచ్చి అధికార సీటులో రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీటులో కూర్చో బెడితే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడంలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రభుత్వం ముందుకు నడుస్తుందని మీరు చెబితే నడుస్తుందా...బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు భూములను అమ్మలేదా? అని ప్రశ్నించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురివింద గింజ సామెతలు చెబుతున్నాడు అని తీవ్రంగా విమర్శించారు. కోకాపేట భూములను ఎవరు అమ్మారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కదా? ఈ విషయం కూకట్ పల్లి ఎమ్మెల్యేకు తెలియదా? అని అన్నారు. అన్నీ తెలుసుకుని మాటాడితే బాగుంటుందని, మైక్ దొరకగానే మాట్లాడటం సరికాదని



అన్నారు. టెండర్ ద్వారా దక్కించుకున్న భూముల్లో ఇండ్లు కట్టుకొనివ్వమని ఒక ఎమ్మెల్యే మీడియా ద్వారా బహిరంగంగా ప్రజలను బెదిరిస్తున్నాడు, ఇదెక్కడి న్యాయం అని అన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డు

- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి19(ప్రజా జ్యోతి):**

అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారంలతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజాపాలన ఆన్ లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

# రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ తాజా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**జహీరాబాద్, జనవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం మండల నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ తాజా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరాకు సంవత్సరానికి రూ.15000 ఇస్తామని హామీ ఇచ్చి నేడు రూ.12000 ఇస్తామని ప్రకటించి ఒక పంట రైతు బంధును ఎగ్గొట్టి 6000 ఇస్తామని ప్రకటించడం రైతులను దగా చేయడం కాదా అంతే కాకుండా ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని నాలుగు విడత లుగా సగం రుణమాఫీ చేయడం రైతులను దగా చేయడం కాదా నాలుగో విడత డబ్బులు ఇప్పటికీ వరకు బ్యాంకు లో జమ కాకపోవడం రైతులను దగా చేయడం కాదా ఇలా ప్రతి విషయంలో రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందన్నారు.

## రామకోటి రామరాజును సన్మానించిన శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ

-ప్రతి భక్తునిచే రామకోటి లిఖింపజేయడం అభినందనీయం

రాయపోల్ జనవరి 19 ప్రజా జ్యోతి



రామ నామమే ప్రాణమని నిరంతర రామసేవ అమోగం అని శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ గారు రామకోటి రామరాజును సభా వేదికగా ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామిజీ మాట్లాడు తూ నిరంతరం రామునిసేవలోనే గడపడం, ప్రతి భక్తునిచే రామ నామాన్ని స్మరింపజేయడమే కాకుండ, వారిచే కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖింప జేయడం అనేది రామకోటి రామరాజు రామ భక్తికి నిదర్శనం అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగం సోమేశ్ పంతులు, రామేశ్వర స్వామి, శివకుమార్ స్వామి, సందీప్ పాల్గొన్నారు.

## అల్విన్ కాలనీ డివిజన్ లో బిజెపి జెండా ఎగరేయ్యడం ఖాయం

– బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, డా. నరేష్

కూకట్ పల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి) :



వచ్చే కార్పొరేటర్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో బిజెపి జెండా ఎగర వేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయ కులు రవీంద ర్రావు, డాక్టర్ నరేష్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పటేల్ కుంట పార్క్ ఎదురుగ ఉన్న బిజెపి కార్యాలయంలో అల్విన్ కాలనీ డివిజన్ నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ లు పాల్గొని రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కేశవరావు, మణిభూషణ్, స్రవంతి, నర్సింగ్ యాదవ్ లు కూడా శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్, శ్రీహరి యాదవ్, అరుణ్, నవీన్ గౌడ్, వంశీ రెడ్డి, నర్సింగ్, లలిత రెడ్డి, సురేష్, చాంద్,అనూష, తదితరులు పాల్గొన్నారు.

## శక్తి నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి) :



కాలనీలు సంక్షేమ సంఘాల తోటే అభివృద్ధి చెందుతాయని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ శక్తి నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ కార్పోరేటర్ ని శాలువాతో సత్కరించారు. నూతన కమిటీ కాలనీని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. దానికి అవసరమైన సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కాలనీ నూతన అధ్యక్షుడు చిరంజీవి, సాయి కృష్ణ, పాండురంగ రెడ్డి, అప్పారావు, శ్రీరామ్, రమేష్, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి





– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

– వికారాబాద్, పూడూర్ మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ

వికారాబాద్ ప్రతినిధి, జనవరి19(ప్రజా జ్యోతి):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం పరిశీలించారు. వికారాబాద్ మండలం, పూడూర్ మండలం, పూడూర్, ధన్నారం గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లపర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపీ డి ఓ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన పార్టీ సీపీఐ

– సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

సిద్దిపేట ప్రజాజ్యోతి :




భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభా పక్షా నేత చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట మొట్టమొదటి ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి విక్టరీ టాకీస్ నుండి శివమ్స్ ఫంక్షన్ హాల్ వరకు భారీగా ర్యాలీగా వచ్చి సభ నిర్వహించారు. ఈసభకు పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షతన వహించారు. ఈసందర్భంగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద వర్గాల సంక్షేమంకోసం పనిచేస్తున్న పార్టీ సీపీఐ అని ఆయన అన్నారు. కూడు, గూడు భూమి,కోసం అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. వందేళ్ల శతజయంతి సభలు జరుపుకున్నాం, కానీ అధికారంలోకి ఎందుకు రాలేకపోతున్నామో మనము ఒకసారి ఆలోచన చేయాల్సిన అవరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలోని చైనా, వియత్నామ్, ఫిలిప్పీన్స్, క్యూభా వంటి దేశాలలో కమ్యూనిస్టు పార్టీ పేదలకు విద్య వైద్యం న్యాయం వారి జీవన ప్రమాణాలు మెరుగు పడేందుకు అక్కడి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చాడ తెలిపారు. మనదేశంలో ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. కార్మికుల హక్కులు హరించేవిదంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిందని, వాటిని ఏఐటీయూసీ ప్రజా సంఘాలతో కలిసి పోరాటాలు చేస్తేనే ఆ నల్లచట్టాలను కేంద్రం వెనక్కి తీసుకుందని చాడ తెలిపారు. దున్నేవానికే భూమి కావాలి అని పోరాటాలు చేసి అనేకమంది ఆయువులు బాసరని ఆయన గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ప్రజల్లో ఉండి పేదల హక్కులకోసం మరోసారి పోరాటాలకు సిద్ధం కావాలని చాడ పిలుపునిచ్చారు. ఈసభలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఎడ్లవెంకట రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, ఎడల వనేష్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, జాగిరి సత్యనారాయణ గౌడ్, కనుకుంట్ల శంకర్, స్వాతంత్ర్య సమరయోధుడు గంబీరపు రామయ్య, పట్టణ కార్యదర్శి జీ. బన్సీలాల్, జెరిపోతుల జనార్దన్, సంగెం మధు, శివలింగు కృష్ణ, కొమ్ముల భాస్కర్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గూడ పద్మ, ముంజ గోపి, ఆది రంగారెడ్డి, రామగళ్ళ నరేష్, బోనగిరి రూపేష్, స్వర్గం రాజేశం, మిట్టపల్లి సుధాకర్, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి,పొన్నబోయిన మమత,పిట్ల మల్లేశం, రాజ్ కుమార్, కొయ్యడ కొమురయ్య, పిల్లి రజిని, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు



- శివనామ స్మరణతో మారు మ్రోగిన ఉమామహేశ్వర క్షేత్ర ప్రాంగణం
- స్వామి వారి శేష వాహన పల్లకిలో పాల్గొన్న చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఏ జలంధర్ రెడ్డి దంపతులు
- ఐదో రోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నాగర్ కర్నూల్ జనవరి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చైర్మన్ మాధవరెడ్డి దంపతులు, మాచారం గ్రామ శ్రీమంతుడు జలంధర్ రెడ్డి దంపతులు హాజరై, ప్రత్యేక పూజలు గావించారు. మంత్రోచ్ఛారణతో భక్తజన సందోహం నడుమ స్వామివారికి శేష వాహనంపై పల్లకి సేవ త్రిశూలా స్నానం, ఆచరించి, స్వామివారి ప్రత్యేక పూజలు చైర్మన్ బీరం మాధవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని తద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా ఎండోమెంట్ మంత్రి కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దాతల సహకారంతో తమ హాయంలో ఆలయ అభివృద్ధి అభివృద్ధి కొరకు నిష్పక్షపాతంగా సహాయ సహకారాలు అందిస్తానని శ్రీ



ఉమామహేశ్వరుడు కృపతో చైర్మన్ పదవి దక్కిందని ఈ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా తమ వంతుగా కృషి చేస్తూ, ఈ ఉమామహేశ్వర చైర్మన్ పదవికి వెన్నె తెస్తానని ఆలయ చైర్మన్ బీరంమాధవరెడ్డి వ్యాఖ్యానించారు.

**ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసిన ఎండి జలంధర్ రెడ్డి**

అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎండి మాచారం శ్రీమంతుడు జలంధర్ రెడ్డి దంపతులు ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఉమామహేశ్వర క్షేత్రంలో సందర్శించి, స్వామివారి శేష వాహన పల్లకి సేవలో పాల్గొని, అనంతరం ప్రత్యేక పూజలు మాచారం శ్రీమంతుడు ఎండి జలంధర్ రెడ్డి దంపతులు గావించారు. ఈ దంపతులకు ఆలయ ఈవో శ్రీనివాస రావు ఉమామహేశ్వర క్షేత్ర చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆధ్వర్యం లో జలంధర్ రెడ్డి దంపతులకు ఆలయం ప్రాంగణంలో స్వాగతం పలుకుతూ, ఘనంగా శాలువలతో ఆలయ చైర్మన్ ఈవో శ్రీనివాసరావు సత్కరించారు. 5వ రోజు శేషవాహని స్వామి పల్లకి కార్యక్రమంలో చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, భజన మండలి కమిటీ సభ్యులు భక్తులు పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి మ్యాన్ హోల్స్



- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు,పాలకులు
- ఆగ్రహం వ్యక్తం చెస్తున్న పట్టణ ప్రజలు

నాగర్ కర్నూల్,(టౌన్)జనవరి 19 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కోసం ఏర్పాటు చేసిన మ్యాన్ హోల్స్, మ్యాన్ హోల్స్ పై కప్పులు ప్రమాదకరంగా మారడంతో ప్రతిరోజు వాహన దారులు,పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో మురుగునీటి(యు జి డి)అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ప్రారంభించారు.అయితే ఆ పథకం ఇప్పటికి కొన్ని వార్డులలోని కాలనిలలో పూర్తికాలేదు,పూర్తి అయిన ప్రాంతాల్లో(యూజీడి) పైపులైనుతో పాటు మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేశారు.డ్రైనేజి మ్యాన్ హోల్స్ తో పాటు మ్యాన్ హోల్స్ పై బిగించిన పైకప్పులు అనేక ప్రాంతాల్లో నిర్వహణ సైతం సక్రమంగా లేకపోవడంతో మ్యాన్ హోల్స్ పైకప్పులు అనేక ప్రాంతాల్లో ధ్వంసం కావడం,కొన్ని ప్రాంతాల్లో రోడ్డు కంటే ఎత్తులో ఉండడంతో మ్యాన్ హోల్స్



ప్రమాదకరంగా మారాయి.అధికారుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో దాదాపుగా పట్టణంలోని ప్రతి వార్డులలో ఇదే పరిస్థితి నెలకొని ఉండడంతో నిత్యం జన సంచారం ఉంటున్న రహదరులలో పాదచారులు,వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో మ్యాన్ హోల్స్ పై పైకప్పులు లేకపోవడం,మరి కొన్ని ప్రాంతాల్లో ప్రమాధాకరంగా ఉండడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులపై,పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకులు,స్పందించి పట్టణంలోని డ్రైనేజీ ల మ్యాన్ హోల్స్,మ్యాన్ హోల్స్ పై ఏర్పాటు చేసిన పైకప్పులను సరి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఎల్ ఓ సి అందజేత



చేర్యాల ప్రజాజ్యోతి :

కడవేరుగు గ్రామానికి చెందిన పిట్టల కరుణాకర్ అనారోగ్యంతో చికిత్స పందుతున్నారు. విషయాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే 75 వేల రూపాయల ఎల్ ఓ సి ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించారు. కుటుంబానికి ఎల్ ఓ సి నిమాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి అందజేజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్దులు, బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు, వార్డు సభ్యులు సత్యనారాయణ, యూత్ నాయకులు కనకయ్య, ఇప్పల ఆనందం, గదరాజు నర్సింహులు, మేస్త్రి నరసింహులు, ఇప్పల బాల నర్సయ్య,పెద్ద అంజయ్య, గదరాజు కనుకయ్య,ఆరుట్ల కుమార్, గర్నపెల్లి బిక్షపతి, బాలరాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేను బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా ముకుంద రెడ్డి



నవపేట్ మోమిన్ పేట్ జనవరి 19( ప్రజా జ్యోతి

నవాబుపేట్ గ్రామ వాసి అయిన ముకుంద్ రెడ్డి అనే వ్యక్తిని కొందరు వ్యక్తులు మిస్ గైడ్ చేసి కాంగ్రెస్ పార్టీ కండవు కప్పి కాంగ్రెస్ పార్టీలో చేరాడు అని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం జరిగింది ఇందులో ఎలాంటి నిజం లేదని నేడు ముకుంద రెడ్డి నవాబుపేట బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు ముకుంద రెడ్డి మాట్లాడుతూ నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని ఏలాంటి అపోహాలు చెందకూడదని బి ఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ముకుంద రెడ్డి మాట్లాడడం జరిగింది.

# ఇర్కోడ్ మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రజాజ్యోతి :



సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామ గుట్ట పై వెలిసిన మల్లన్న స్వామి దేవాలయంలో జరుగు తున్న ఉత్సవాల్లో ఆదివారం పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఇర్కోడ్ మల్లన్న, కొమరవెల్లి మల్లన్న ఉత్సవాలు ఒకే రోజు జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇర్కోడ్ మల్లన్నను చూస్తే కొమురవెల్లి మల్లన్నను చూసినంత ఆనందం ఉంది. కేసీఆర్ కృషితో ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో విరాజిల్లుతున్నది.అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్స్, మాజీ జడ్పీటీసి శ్రీహరి గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ గౌడ్ బిఆర్ఎస్నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బిజెపి మండలాధ్యక్షుని సన్మానించిన నర్సింగ్ రావు



**చేవెళ్ల జనవరి 19 (ప్రజా జ్యోతి):**
బిజెపి పార్టీ చేవెళ్ల మండల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అత్తేలి అనంత్ రెడ్డిని ఆదివారం చేవెళ్లలో బిజెపి సీనియర్ నాయకులు షేరి నర్సింగ్ రావుశాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బిజెపి మండల అధ్యక్షునిగా ఎన్నికైన అనంత్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పటిష్టత కోసం పని చేస్తూ కార్యకర్తలు నాయకులతో కలిసి పార్టీ తలపెట్టిన కార్యక్రమాలలో చురుగ్గా ముందుకు సాగాలన్నారు. ఏబీవీపీ విద్యార్థి దశ నుంచి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనంత్ రెడ్డి సేవలను పార్టీ గుర్తించిందన్నారు. అనంతరం ఇటీవల గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన పాండు యాదవ్ ను బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అత్తెల్లి విట్టల్ రెడ్డి, శర్వలింగం, చేగూరి ప్రవీణ్ రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, మాల్గరి భార్గవ్ రెడ్డి, జయసింహా, విష్ణు, జి. మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో అర్హులందరికీ మేలు

**– ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**
**– సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి అందజేత**



**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**
నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మేడిపల్లికి చెందిన గడ్డం లక్ష్మయ్య అనారోగ్యంతో ఉంటూ మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య ఖర్చుల నిమిత్తమై సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సహకారంతో లక్ష్మయ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది. మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలంతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆదివారం ఎల్ఓసిని కుటుంబీకులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' గా భావించి అనారోగ్య బాధితులంతా ఆరోగ్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షపాతిగా పనిచేస్తుందని త్వరలోనే రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇతర అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందనున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గంలోని ప్రజలందరికీ మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బేత జంగయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాశ్, మాజీ వార్డు సభ్యులు సంగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని రేషన్ కార్డు వెరిఫికేషన్ చేయాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి19 (ప్రజా జ్యోతి):**
జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయము చేసుకుంటూ రేషన్ కార్డు వెరిఫికేషన్ పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు... అర్హత కలిగిన అందరికి రేషన్ కార్డు ఇవ్వబడుతుందని 21 నుండి నిర్వహించే గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణ లోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించక పోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**అందోల్, జనవరి19 (ప్రజా జ్యోతి):**
బజరంగ్దళ్ మరియు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం మాసాన్ పల్లి గ్రామంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజంలో నెలకొని ఉన్న స్తబ్దతను తొలగించే దిశగా బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా అందోలు లోని ప్రతి గ్రామంలో వారంలో ఒకరోజు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మాసాన్ పల్లిలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా కార్యక్రమంలో గ్రామం లోని యువత, పెద్దలు, పిల్లలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. వారంలో ఏదో ఒక రోజు కచ్చితంగా హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేయడం ద్వారా హిందూ సమాజం సంగటితం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. హిందువుల ఐక్యతను చాటే దిశగా తమ కృషి ఉంటుందని అందుకు అనుగుణంగా ఆ కార్యచరణ రూపొందించి అమలుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ప్రభు కుమార్ గౌడ్, జోగిపేట ప్రఖండ ప్రముఖ్ సున్నపు శ్రీకాంత్, మండల్ సురక్ష ప్రముఖ్ రాకేష్, ప్రవీణ్ రెడ్డి, దత్తు, పాండు, మండల బజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ లో బాజీ గార్ టీం ఫైనల్ లో విజయం

**– ట్రోఫిని అందజేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**
**– ఎస్ఐ పి శంకర్**



**బషీరాబాద్ జనవరి 19 ప్రజాజ్యోతి**
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో తాండూర్ సిటిజన్ జట్టు మరియు బషీరాబాద్ బాజీగర్ టీంలు పోటిక పడగా మొదటి స్థానం బషీరాబాద్ బాజిగర్ టీం విజేతగా నిలిచింది తాండూర్ సిటిజన్ టీం రెండవ స్థానం నిలవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టోర్నమెంట్ స్పాన్సర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, బషీరాబాద్ ఎస్ఐ పి శంకర హాజరై బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీరక ద్రత్వాన్ని నాయకత్వ లక్షణాలను నిర్మాణం చేస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెల్పోటములు సమానంగా తీసుకోవాలి, గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకులకు వారి నైపుణ్యము ఇటువంటి క్రీడాలోని బయట తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ నాయక్, రవి ప్రసాద్ , మాజీ మండల యూత్ అధ్యక్షులు రియాజ్ బాండ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేష్ రాథోడ్ , నరేష్ , యువ నాయకులు శ్రీకాంత్ , రాము ఫోటో స్టూడియో, ముక్తార్ , జగదీష్ , ఇషాక్ , శైబాజ్ , రఘు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కల్తీ ఆహారపదార్థాలు అమ్మితే కఠినమైన చర్యలు






**- బేకరీలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు**

**- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి19(ప్రజా జ్యోతి):**

బేకరీలలో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే కల్తీ ఆహార పదార్థాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను అమ్మితే కఠిన చర్యలు తీసు కుంటామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం జిల్లా టాస్క్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై ప్రశాంత్ వర్ధన్ , సిబ్బంది తో కలిసి వికారాబాద్ పట్టణం లోని కేక్ , బేకర్స్, ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీలలో దాడులు నిర్వహించి గడువు ముగిసిన, అశుభ్రంగా ఉన్న సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపినా బేకరీ ఐటమ్స్ పట్టుకొని సిజ్ చేశారు. కేక్ అండ్ బేక్స్ యజమాని మనస్ తోపాటు ధారూర్ లోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీ యజమాని సచిన్ లను అదుపులోకి తీసుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసులు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే కల్తీ, కెమికల్ కల్పిన ఆహార పదార్థాలు అమ్మిన, వాటిని ప్రోత్సహించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు బయటి పదార్థాలు కొనే ముందు, తినే ముందు అవి కల్తీవా, ఏదైనా కిమికల్ కలిసిందా అని గ్రహించాలని ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఆంజనేయులు కి సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజా సమస్యల కోసం సిపిఎం నిరంతరం పనిచేస్తుంది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**- సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి**

**- మహాసభల జయప్రదానికై ఇంటింటా విస్తృత ప్రచారం**

**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

ఈనెల 25 నుండి సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. చింతపట్లలో ఆదివారం సిపిఎం నాయకులు మహా సభల విజయవంతానికి ఇంటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తూనే ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. ప్రజా సమస్యల కోసం సిపిఎం పార్టీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. గ్రామంలో పశువుల ఆసుపత్రికి పర్మినెంట్ డాక్టర్ నియమించాలని గొర్రెలకు మేకలకు నట్టల మందులు వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలకు ప్రజలు, మేధావులు, సామాజిక సంఘాల నాయకులు, కూలీలు, రైతులు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.



# కోటబస్పల్లిలో ఘనంగా బోనాల జాతర ఉత్సవాలు

**-అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళా భక్తులు**

**- ప్రత్యేక పూజలు చేసిన నేతలు**

**తాండూర్ జనవరి 19(ప్రజా జ్యోతి :**



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కోటబాస్పల్లి గ్రామంలో మైసమ్మ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా మహిళ భక్తులు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలో వర్ధిల్లేల దీవించాలని మైసమ్మ అమ్మవారికి వేడుకున్నట్లు చెప్పారు. గ్రామంలోని భక్తులందరూ కులమతాలకు అతీతంగా జాతర ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిం చడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో నేతలు వీరేందర్ రెడ్డి, సిటీ కేబుల్ ఎండి నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి, వెంకటరామిరెడ్డి, సురేందర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుర్రంపల్లి మొగులప్ప, మాజీ సర్పంచ్ కుర్వ నాగర్జున, సీనియర్ ఉపాధ్యాయుడు నాగప్ప, పలువురు గ్రామ పెద్దలు, యువకులు మహిళలు, బంధువులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అందోలు, జనవరి19 (ప్రజాజ్యోతి):**



అందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఒదరూ పాల్గొని ఒకరిని ఒకరు కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన పూర్వ గురువులు హెచ్ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయులు శేఖర్,మల్లారెడ్డి, మచ్చేందర్, జ్ఞానుబా, పాపయ్య, హరి శ్రీకృష్ణ, మల్లయ్య, గోదాదేవి, వెంకటేశం, సూర్య ప్రకాష్, రమేష్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుధాకర్, విజయ్, భాగయ్య, లక్ష్మీ ప్రసన్న, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- సామ రంగారెడ్డి**

**- సంక్రాంతి సందర్భంగా దేవుని ఎర్రవల్లి గ్రామంలో డిపీఎల్ సీజన్ వన్ టోర్నమెంట్**

**చేవెళ్ల జనవరి 19(ప్రజా జ్యోతి):**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సామ రంగారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామం లో గ్రామ యువకులు సంక్రాంతి సందర్భంగా ఐపీఎల్ తరహాలో డిపిఎల్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో నాలుగు జట్లు తడపడగా ఫైనల్ లో చీర రమేష్ మెంటల్ పరిధిలోని కెప్టెన్ విజయకాంత్ టీం గెలుపొందింది. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా సామ రంగారెడ్డి పాల్గొని ఫస్ట్ ప్రైజ్ మనీ మొదటి బహుమతి పదివేల రూపాయలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామాలలో టోర్న మెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభ ఉన్న యువకులను గుర్తిం చొచ్చు అని అన్నారు. టోర్నమెంట్ స్పాన్సర్లు చెప్పుల బుచ్చిరెడ్డి కావలి మాణిక్యం ఎగిరే కుమార్ లాలయ్య. ఈ కార్యక్రమంలో టీం కెప్టెన్ కరికే విజయ్ వైస్ కెప్టెన్ కరికే రవీందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి

**అందోలు, జనవరి19 (ప్రజాజ్యోతి):**



2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను అందోలు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ చంటి క్రాంతి కిరణ్ ఈ ఆదివారం ఆవిష్కరించారు. బిఆర్ఎస్ నాయకులు జహంగీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ తయారు చేయించిన క్యాలెండర్ ను జోగిపేటలోని పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎంఎల్ఎ ఆవిష్కరించారు. పార్టీ క్యాలెండర్ వేయించిన జహంగీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ లను క్రాంతి ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని ప్రజలకు చేరువ చేయడంలో ఏ చిన్న అవకాశం అయినా సద్వినియోగం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు. కార్యక్రమం లో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ శ్రీ పి. జైపాల్ రెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మన్ డి బి నాగ భూషణం, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఖాజా పాషా, బీర్ల శంకర్, ఖలీల్, సాయి కుమార్, చంటి అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృష మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు

మోమిన్ పేట్ జనవరి 19( ప్రజాజ్యోతి)



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు అన్నారు శనివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని యేన్కేపల్లి గ్రామంలో శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం 15 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన కొనియాడారు దాసరి నాగయ్య ఇంటి నుండి హనుమాన్ మందిరం వరకు సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బి ఎల్లయ్య ,బుచ్చిరెడ్డి, విట్టల్ రెడ్డి, డి రామయ్య., కే దుర్గయ్య, కే సురేందర్, డి వినోద్, డి ఓం ప్రకాష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెంకటేశం గుప్తా

చేవెళ్ల జనవరి 19(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామ మాజీ సర్పంచ్ మలి పెద్ది వెంకటేశం గుప్తా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను చించల్ పేటలోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ జాంగిర్ పాల్గొన్నారు.

## వ్యాయామంతో ప్రత్యేక ఉత్తేజం:కొండ విజయ్ కుమార్




శేరిలింగంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి):

యువత ప్రతి నిత్యం వ్యాయామం చేస్తే రోజువారీ పనుల్లో కొత్త ఉత్తేజం వస్తుందని తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు.అది వారం వరల్డ్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చందానగర్ హుడాకాలనీలో డి క్రాస్ ఫిట్ నెస్ స్టూడియోస్ లో నిర్వహించిన నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలను కొండ విజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ నగరంలో సరికొత్త హంగులతో జిమ్ లో ఏర్పాటుతో యువతలో శారీరకంగా దృడంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీలు స్నేహ పూర్వక వాతావరణం ఏర్పాటు చేస్తాయని కొండ విజయ్ పేర్కొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేఖ, కార్యదర్శి తిరుపతి, ప్రసాద్, సూనిల్ రాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నుండి భారతీయ జనతా పార్టీ లోకి చేరికలు





– సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ పార్టీ ని బలోపేతం చేయాలి

– చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి):

పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించాలి...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంఛార్జి రవికుమార్ యాదవ్. బంజారాహిల్స్ లోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో మియాపూర్, మాదాపూర్,కొండాపూర్ డివిజన్ల లోని పలువురు తెలుగుదేశం పార్టీ నుండి నల్లూరి పట్టాభి రామ్, కనికంటి ప్రభాకర్ రావు,అంకమ్మ చౌదరి, బ్రహ్మ, వెంకటేష్, శ్రీకాంత్,ప్రభాకర్ రెడ్డి, సాగర్,నరసింహ మొదలగు వారు భారతీయ జనతా పార్టీలో చేరగా వారిని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, తదనంతరం నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాలు అందజేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు భారతీయ జనతా పార్టీ లో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు ,పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు,రాబోయే రోజుల్లో ఈ ఎన్నికలు జరిగిన పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు,అలవికాని అమలకు నోచుకోని, హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,12 నెలలలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ,ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ,మనం రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరిస్తూ, భారతీయ జనతా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే అధికారంలోకి రావడం తథ్యం అన్నారు,ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని ఎత్తిచూపుతూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు, ఈ కార్య క్రమంలో మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేశ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రావు, రెడ్య నాయక్, శివ, రవీందర్, రత్నం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల జోలికొస్తే ఖబర్దార్ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

– మాల మహానాడు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

చేవెళ్ల జనవరి 19(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల వ్యతిరేక వైఖరిని మానుకోవాలని అన్నారు. మేధావుల ముసుగులో మాలలపై విషం కక్కుతున్న వారి కుట్రలను త్రిప్పి కొట్టాలని అన్నారు. మాలలపై అదే పనిగా పరుష పదజాలంతో మాట్లాడటం సరికాదన్నారు. అంటరానితనం, ఆకలి, పేదరికం, అవమానాలతో అల్లాడుతున్న మాలలపై ఉద్దేశపూర్వకంగా విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాల జాతి ఐక్యత కోసం, అస్తిత్వ పోరాటాలను చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు.

మాల మహానాడు జిల్లా కమిటీ ఎన్నిక

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బుర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా నాయకురాలు రవళి, రమా అధ్యక్షతన నూతనంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా మాల వికాస్, మాల యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బేగరి మహేష్,



రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు పసగారి యాదగిరి, సురేష్, సహాయ కార్యదర్శి పి.మాణిక్యం, ప్రచార కార్యదర్శి కే.మురళీమోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి జగన్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, షాద్నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు సుంకం నరసింహ, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్, గణేష్, అరుణ్, తేజ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి.

– డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్ జనవరి 19 ప్రజా జ్యోతి



75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం నాడు సిద్దిపేటలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆదివారం నాడు గజ్వేల్ విలేకరుల సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాగరి వేణు తెలిపారు.డిబిఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమం చేపట్టినట్లు వేణు తెలిపారు. ఈ ప్రచార ఉద్యమంలో భాగంగా సోమవారం నాడు సిద్దిపేట పట్టణంలోని టి.పి.టి.ఎఫ్ ఉపాధ్యాయ భవన్ లో జిల్లాస్థాయి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం 11 గంటలకు జరిగే సదస్సును విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# అందోల్‌లోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మంత్రి ఆకస్మిక తనిఖీ






**- అభివృద్ధి పనుల పరిశీలన, నాసిరకం పనులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**- విద్యార్థులు, టీచర్లతో ముచ్చటించిన దామోదర**

**- ఎగ్జామ్స్ దగ్గరపడ్తున్నందున చదువుపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచన**

**- నియోజకవర్గంలోని పలు స్కూళ్లలో మోడ్రన్ కిచెన్స్, డైనింగ్ హాల్స్ నిర్మిస్తున్న ప్రభుత్వం**

**అందోల్, జనవరి19 (ప్రజాజ్యోతి):**

అందోల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం హైదరాబాద్ నుండి నేరుగా పుల్కల్ మండలంలోని కేజీబీవీకి వెళ్లిన మంత్రి, అక్కడ చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆ తర్వాత పుల్కల్, అందోల్ మండలాల్లోని మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలను సందర్శించారు. స్కూళ్లలో నిర్మిస్తున్న మోడ్రన్ కిచెన్స్, డైనింగ్ హాల్స్ డిజిటల్ క్లాస్‌రూమ్స్, పేరెంట్స్ వెయిటింగ్ హాల్స్, సెక్యూరిటీ రూమ్స్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, తదితర నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఎక్కడైనా లోపాలు ఉన్నట్టు గుర్తిస్తే వెంటనే సరిచేసుకోవాలన్నారు. నాసిరకంగా పనులు చేపట్టే గుత్తేదార్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వీలైనంత త్వరగా పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, టీచర్లతో మంత్రి మాట్లాడారు. వారి బాగోగులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత టీచర్లదేనని మంత్రి గుర్తు చేశారు. అన్నిరకాల సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టీచర్లకు మంత్రి సూచించారు. అందోల్ నియోజకవర్గాన్ని ఉమెన్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటికే అనేక పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పామని, ఇటీవలే నర్సింగ్ కాలేజీ కూడా ప్రారంభించామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి స్టూడెంట్స్ వచ్చి అందోల్ లో చదువు కుంటుకున్నారని, వారందరీ బాగోగులూ చూసుకోవాల్సిన బాధ్యత అందోల్ ప్రజా ప్రతినిధుల పై ఉందన్నారు. త్వరలోనే కొత్త నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్, హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యాన్యువల్ ఎగ్జామ్స్ సమీపిస్తున్నందున మరింత శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి సూచించారు. పుస్తకాలు, ఇతర వసతులు కావాలంటే టీచర్లను అడగాలన్నారు. సబ్జెక్ట్ లో సందేహాలు ఉంటే వెంటనే టీచర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. టీచర్లు ఎక్కువసేపు పిల్లలతో ఉండాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని మంత్రి సూచించారు. పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్నారు.

# గంజాయి అక్రమ రవాణా మూటను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు





**- ఈ ఎస్ శంషాబాద్ సూచనల మేరకు,ఏ ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో**

**శేరిలింగంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

చందా నగర్‌లో డ్రై గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఆదివారం డి టి ఎఫ్ శంషాబాద్ బృందం పైన పేర్కొన్న ప్రదేశంలో రూట్ నిఘా నిర్వహించింది. కేసును గుర్తించి, మియాపూర్‌లోని న్యూ హాఫీజ్‌పేట్‌లోని ఆసిఫ్ షేక్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. సుమారు (700) గ్రాముల బరువున్న (175) పారదర్శక గంజాయి సాచెట్లను స్వాధీనం చేసుకున్నారు.అతని ఆటోలో (800) గ్రాముల వదులుగా ఉన్న డ్రై గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు, మొత్తం (1.5) కిలోల పొడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతను హాఫీజ్‌పేట్, మియాపూర్, కొండాపూర్, నానక్‌రామ్ గూడ,గచ్చిబౌలి ప్రాంతాలలో తన బజాజ్ ఆటో రిక్షాను ఉపయోగించి వినియోగదారులకు నిషిద్ధ వస్తువులను రవాణా చేసి విక్రయిస్తున్నాడు. అతని ఆటో రిక్షా, అమ్మకపు ఆదాయం రూ. 7,200/- ఒక సెల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బీదర్ (కర్ణాటక) నుండి తన బజాజ్ ఆటోలో నిషిద్ధ వస్తువులను కొనుగోలు చేశాడు. తరువాత, నిందితుడు స్వాధీనం చేసుకున్న నిషిద్ధ వస్తువులు, ఆటో రిక్షా వీలర్ వాహనం, ఒక మొబైల్ ఫోన్, నగదు, కేసు పత్రాలను తదుపరి దర్యాప్తు కోసం ఎస్ హెచ్ ఓ శేరిలింగంపల్లి కి అప్పగించారు. ఈ పర్యవేక్షణలోపాల్గొన్న బృందం సి ఐ. ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,సిబ్బంది ఫక్రుద్దీన్, నెహ్రూ, నిఖిల్, సాయి,శంకర్, ఎన్ శేఖర్, ఈ ఎస్ శంషాబాద్ కృష్ణప్రియ మేడమ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎన్ఆర్ సీజన్ 3 విజేతగా నిలిచిన క్రికెట్ వారియర్స్ చింటూ నరేష్ ముదిరాజ్ టీం

**- బహుమతిని ప్రధానం చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రేగోడు మండల్ యంగ్ లీడర్ చక్రపాణి**







**రేగోడ్ జనవరి19 (ప్రజాజ్యోతి):**

రేగోడు మండల కేంద్రంలో కీ శే "లు చెన్నయ్య గారి నర్సింలు స్మారక సీజన్ 3 టోర్నీ భాగంగా క్రికెట్ వారియర్స్ టీం విజేతలుగా గెలుపొందగా రన్నర్ గా రేగోడు వారియర్స్ టీం నిలిచారు. కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ యువతను గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహిస్తూ మండల కేంద్రంలో కీర్తిశేషులు చెన్నై గారి నర్సింలు సీజన్ 3 టోర్నీని నిర్వహించిన చక్రపాణిని అభినందించారు గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి వారి అభ్యున్నతకు తోడ్పడాలని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఉండాలని వారు తెలిపారు టోర్నీ నిర్వహించిన యంగ్ లీడర్ చక్రపాణి ఎమ్మెల్యే సంజీవరెడ్డికి వారితో పాటు రేగోడు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ మాజీ జెడ్పిటిసి యాదగిరి టిపిసిఎస్ మాజీ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి కాంగ్రెస్ పార్టీ లీడర్ పోలీస్ కృష్ణలకు చక్రపాణి టీం సభ్యులు శాలువాలతో సన్మానించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**- ఎస్సై మహమ్మద్ గౌస్**

**కొల్చారం (ప్రజాజ్యోతి )**



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసు కుంటా మని ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. మండల పరిధి లోని ఏడుపాయల టి జంక్షన్ వద్ద ఎస్సై ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించిన వాహన దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి జరిమానా వేశారు. నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాల పై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డు పై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని హెచ్చరించారు. తనిఖీ లో కార్యక్రమంలో, పిసి లు శంకర్ రావు, ప్రభాకర్, అశోక్ సిబ్బంది ఉన్నారు.

## ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చేవెళ్ల జనవరి 19(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో ఎంపీ నిధులు ఐదు లక్షలతో సిసి రోడ్ నిర్మాణ పనులను ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నా మన్నారు. ఇప్పటికే గ్రామంలో 100 శాతం సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తదితర మౌళిక సదుపాయాలను కల్పించామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు కేటాయించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రభాకర్, ఎదిరే శ్రీశైలం, సామ కృష్ణారెడ్డి మాజీ వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి శివ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రంగాపూర్



**పరిగి, జనవరి 19 (ప్రజాజ్యోతి):** పేటమాదారం గ్రామంలో గ్రామ యువకులు సాయి శివ ఫ్రెండ్స్ అండ్ బ్రదర్స్ నిర్వహించిన సాయి శివ మెమోరియల్ క్రికెట్ టోర్న మెంట్ ను ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్టు లకు బహుమతులు అందించారు. ఈ టోర్నమెంట్ లో విన్నర్ గా రంగంపల్లి జట్టు 20 వేలు ప్రైజ్ మని గెలుచుకోగా, 10 వేలు ప్రైజ్ మని తో రన్నర్ గా చిన్న మాదారం జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, వీరేశం, భాస్కర్ రెడ్డి, పటేల్ మల్లేశ్ భీమయ్య, సాయి శివ ఫ్రెండ్స్ అండ్ బ్రదర్స్ నిర్వాహకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# జనవరి 26 నుండి 3 పథకాలకు ప్రారంభోత్సవం..





- మొదటి విడత సహాయం క్రింద 6000 రూపాయల రైతు భరోసా
- జిల్లాకు 5 లక్షల 84 వేల వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా
- పరిగి నియోజకవర్గం లో 1 లక్ష 49 వేల ఎకరాలకు రైతు భరోసా క్రింద 90 కోట్ల రూ.
- ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా లబ్ధి దారులను ఎంపిక
- ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

**పరిగి, జనవరి 19 (ప్రజాజ్యోతి):** జనవరి 26 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తున్నామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు 5 లక్షల 84 వేల వ్యవసాయ యోగ్యమైన భూమికి గాను మొదటి విడత 6000 రూపాయల చొప్పున 350 కోట్ల రూపాయల రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 1 లక్ష 49 వేల ఎకరాలకు గాను మొదటి విడత సహాయం క్రింద 6000 రూపాయల రైతు భరోసా క్రింద 90 కోట్ల రూపాయలు పరిగి నియోజకవర్గం వికారాబాద్ జిల్లా వరకు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని, అదే విధంగా రేషన్ కార్డు లను మంజూరు చేశామని ఇంకా లబ్ధి దారులకు గ్రామ సభల ద్వారా అభ్యర్థులను స్వీకరించి వారికి మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా లబ్ధి దారులను ఎంపిక చేసి మంజూరు చేస్తామని, అదే కాకుండా రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. అందులో భాగంగా పరిగి నియోజకవర్గానికి 300 కోట్ల రూపాయలు మంజూరు అయిందని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క ఇంటిని ఇవ్వలేదని పరిగి ఎమ్మెల్యే అన్నారు. పరిగి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి గొల్లపల్లి మాజీ సర్పంచ్ కందికొండ లక్ష్మణ్ గౌడ్

**చేవెళ్ల జనవరి 19(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంత యువకులు క్రీడలలో రాణించాలని గొల్లపల్లి మాజీ సర్పంచ్ కందికొండ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను లక్ష్మణ్ గౌడ్ మాజీ సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి కంది కొండ సత్యం గౌడ్ గ్రామస్తులతో కలిసి వీక్షించారు. టోర్నమెంట్లో గెలుపొందిన కొత్తపల్లి టీంకు సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, 12 వేలు అందజేశారు. మాజీ ఎంపిటిసి సత్యం గౌడ్ ట్రోఫీని అందజేశారు. రెండో బహుమతి కుదుబిదిన్ టీంకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ 6 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలతో ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంతో పాటు సామాజిక రంగాల్లో వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. క్రీడలు నిర్వహణతో క్రీడాకారుల యొక్క ప్రతిభను తెలుసుకోవచ్చు అన్నారు. నేటి తరం యువత కచ్చితంగా తమకు ఇష్టమైన క్రీడాలపై ఆసక్తిని పెంచుకోవాలని



సూచించారు. చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. టోర్నమెంట్ విజేతగా నిలిచిన టీమ్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ రాజు గౌడ్ గోపాల్ క్రీడాకారులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి గ్రామాల్లో గ్రామసభలు ఎంపీడీవో నరేందర్ రెడ్డి

- సజావైన గ్రామసభలకై ప్రజలంతా సహకరించాలి
- ఉదయం, మధ్యాహ్నం వేళల్లో గ్రామ సభలు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో గ్రామసభలు



**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో సజావైన గ్రామ సభల నిర్వహణకై ఆయా గ్రామాల్లోని ప్రజలంతా అధికారులకు సహకరించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాలపై గ్రామాల్లో ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆదివారం తెలిపారు. ఈ నెల 21న ఉదయం 9 గంటలకు నందివనపర్తి, నజ్దిక్ సింగారం, మంతన్ గౌరెల్లిలో మధ్యాహ్నం ఒంటిగంటకు అయ్యవారిగూడ, మల్కీజుగుడ, కేసితండాలో జరగనున్నాయన్నారు. 22న ఉదయం 9 గంటలకు గడ్డమల్లయ్యగూడ, తులేఖుర్దు, చౌదర్‌పల్లి, మధ్యాహ్నం ఒంటిగంటకు గున్గల్, ధర్మన్నగూడ,యాచారం, 23న ఉదయం 9 గంటలకు తక్కల్లపల్లితండా, మాల్, తక్కలపల్లి, మధ్యాహ్నం ఒంటిగంటకు తమ్మలోనిగుడ, నల్లవెల్లి, కొత్తపల్లి, 24న ఉదయం 9 గంటలకు కురుమిద్ద, మేడిపల్లి, చింతపట్ల, మధ్యాహ్నం ఒంటిగంటకు తాడిపర్తి, నానక్‌నగర్ మొండిగౌరెల్లిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**అబ్దుల్లాపూర్మెట్ జనవరి 19( ప్రజా జ్యోతి )**

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చింతలకుంట లోని పల్లవి గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి సొల్లేటి కృష్ణమాచారి విచ్చేయగా నియోజకవర్గ అధ్యక్షులుగా అందోజు శ్రీనివాస చారి, గౌరవాధ్యక్షులుగా నాగోజు రామాచారి, ప్రధాన కార్యదర్శిగా కొండోజు వేణుగోపాల చారి, కార్యనిర్వాహణ అధికారిగా పడకంటి వెంకటాచారి, కోశాధికారిగా బొల్లోజు నరసింహ చారి, ప్రచార కార్యదర్శిగా దార్ల జంగయ్య చారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వెలకుర్తి చంద్రశేఖర చారి,నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా దార్ల శ్రీనివాస చారి ప్రమాణ స్వీకారం చేయగా రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి చేతుల మీదుగా వారు నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు రాజకీయంగా ఎదిగి విశ్వబ్రాహ్మణ జాతికి సేవ చేయాలన్నారు. విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు అందోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ సంఘం పెద్దలు తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి విశ్వబ్రాహ్మణ జాతి సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. తాను ఏ ప్రతిఫలం ఆశించి సంఘంలోకి రాలేదని, విశ్వబ్రాహ్మణ బంధుమిత్రులకు తన వంతు



ఉడుత భక్తిగా సాయం చేయాలని లక్ష్యంతో వచ్చానన్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం, క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులకు, విశ్వబ్రాహ్మణ బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు పెద్దకొలిమి బ్రహ్మచారి,పగిడోజు వెంకటేశ్వర చారి,ఉద్యమ నాయకులు నెల్లోజు సాల్వా చారి,ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పర్వతం వాణి, ప్రధాన కార్యదర్శి వింజమూరి ప్రకృతాంబ,సహాయ కార్యదర్శి పోలోజు జగదీశ్వరి,మహిళా నాయకురాలు చిలుకూరి లక్ష్మి రామాచారి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, అందోజు శంకరా చారి, శ్రీరామోజు రవి చారి తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌కు రీబ్రాండ్

**-యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ ప్రశాంత్ త్రిపాఠి**

**ముషీరాబాద్, జనవరి 19 (ప్రజా జ్యోతి) :**

యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గా గతంలో మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రీ బ్రాండ్ చేయబడిందని యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ ప్రశాంత్ త్రిపాఠి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేట్, రెగ్యులేటరీ ఆమోదాల తర్వాత దాని కార్పొరేట్ పేరులో 'యాక్సిస్'ని చేర్చినట్లు ప్రకటించారు. అదనంగా, కంపెనీ యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌గా రీబ్రాండ్ చేయబడిందని, దాని బ్రాండ్ పరిణామంలో కీలక మైలురాయిని సూచిస్తుందన్నారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టార్‌లో రెండు విశ్వసనీయ పేర్లను ఏకీకృతం చేయడం వల్ల మెట్రోలు, టైర్ 1 నగరాలకు మించి వ్యూహాత్మక విస్తరణ ద్వారా కంపెనీ తన దీర్ఘకాలిక వృద్ధి ఆకాంక్షలను సాధించడానికి అధికారం ఇస్తుందన్నారు. యాక్సిస్ ఐకానిక్ 'ఏ' బుర్గుండి షేడ్‌ని చేర్చడం ద్వారా రిఫ్రెష్ చేయబడిన బ్రాండ్ గుర్తింపు కొత్త లోగోలో ప్రతిబింబిస్తుందని, కొత్త కార్పొరేట్ పేరు లోగోతో సహా రిఫ్రెష్ చేయబడిన బ్రాండ్ గుర్తింపు, కీలకమైన వాటాదారులతో కూడిన సమగ్ర మార్కెటింగ్ పరిశోధన ఫలితం అని పేర్కొన్నారు.

# శిథిలావస్థలో సచివాలయాలకు నూతన భవనాలు ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్, జనవరి 19 ప్రజా జ్యోతి**

సుపరిపాలన అందించేందుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో శితిలావస్థలో ఉన్న పాత సచివాలయాలకు నూతన భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం తాడూరు మండలంలోని నాగదేవుపల్లె గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకుగాను ప్రతి గ్రామంలో సచివాలయ భవనం అవసరమని భావించి సచివాలయ భవనం లేని ప్రతి గ్రామాన్ని గుర్తించి నూతన భవనాలను త్వరత గతిన నిర్మాణం అయ్యేలా చూడాలని ఆదేశించారని అన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు నాగదేవుపల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయ భవనం నిర్మాణానికి పూజ చేసుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరు మండల పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సంబంధిత అధికారులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలోఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్,జనవరి 19 ప్రజా జ్యోతి**

నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించేదుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం తాడూరు మండల పరిధిలోని నాగదేవులపలల్లి గ్రామంలో, సీథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని గ్రామస్తుల సూచనతో పాఠశాల ను పరిశీలి ంచారు. అనంతరం సంబంధిత అధికారుల తో మాట్లాడి తక్షణమే నూతన భవనానికి కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశిం చారు. వీలైనంత త్వరగా నూతన భవనం నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లోపాల్గొని ప్రథమ బహుమతి 10000 ద్వితీయ బహుమతి 5000

**అందజేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌరవ శ్రీ ఎల్గంటి మధుసూదన్ రెడ్డి**



**షాబాద్ జనవరి 19(ప్రజాజ్యోతి)**

షాబాద్ మండలంలోని నాగర్కుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లీ మహేష్ వారి యొక్క తండ్రి జ్ఞాపకార్థం మల్లీ జంగయ్య గారి పేరు మీదగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌరవ శ్రీ ఎల్గంటి మధుసూదన్ రెడ్డి గారు హాజరై ప్రథమ బహుమతి షాబాద్ జట్టుకు రూపాయలు 10000 మరియు రెండవ బహుమతి నాగర్కుంట జట్టుకు రూపాయలు 5000 అందించడం జరిగింది. కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి ,కిషోర్ నాయక్, దయాకర్, రఫిక్, రమేష్, వెంకటయ్య, సాయి జలీల్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..

## శత జయంతి సభకు తరలిన సిపిఐ చేర్యాల నాయకులు



చేర్యాల ప్రజాజ్యోతి 'భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ గార్డెన్ లో జరిగే వారోత్సవాల సభకు ఆదివారం రోజు చేర్యాల సీపీఐ నాయకులు బస్సులో తరలి వెళ్లారు. భవిష్యత్తులో సిపిఐ నిర్వహించే పోరాటాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశ దిశ నిర్దేశించనున్నట్లు కామ్రేడ్స్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. తరలి వెళ్లిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, మండల నాయకులు పొన్నబోయిన మహేందర్, చేర్యాల స్వామి దాసు, నంగి కనకయ్య, గజ్జల సురేందర్, సిద్దిరాం భద్రయ్య, రమేష్, శ్రీనివాస్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి తో ముందుకు సాగాలి



తొగుట జనవరి19 (ప్రజా జ్యోతి)

చదువులతో పాటు ఆటలపై కూడా యువకులు దృష్టి సారించాలని తొగుట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. గజ్వేల్ మండలం లోని అహ్మదిపూర్ లో గ్రామ యువత ఆధ్వర్యంలో గజ్వేల్ ఏ బీ సి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు.. క్రీడలలో గెలుపోటములు సహజమని, ఓటమి ని భవిష్యత్ గెలుపు కోసం మలుచు కోవాలన్నారు.. టోర్నమెంట్ కోసం సహకారం అందిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ను అభినందించారు.. ఫైనల్ మ్యాచ్ వెంకట్రావుపేట - కుకునూర్ పల్లి జట్ల మధ్య జరగగా వెంకట్రావుపేట జట్టు 2వికెట్ల తేడాతో విజయం సాధించింది. విన్నర్ గా వెంకట్రావుపేట, రన్నర్ గా నిలిచిన కుకునూర్ పల్లి జట్ల కెప్టెన్ లు లింగంపేట శివకోటి, అఖిల్ పాషా లకు ట్రోఫీ తో పాటు నగదు పురస్కారం అందించారు.మ్యాన్ అఫ్ ది మ్యాచ్ పాత్కుల యాదగిరి, మ్యాన్ ఆఫ్ ద సీరీస్ అఖిల్ పాషా అందుకున్నారు కార్యక్రమం లో గజ్వేల్ ఏబీసీ చిల్డర్న్ ఆసుపత్రి బాద్యులు, నాయకులు పాల రమేష్ గౌడ్, సద్దు, ఆకుల ప్రభాకర్ లతో పాటు నిర్వాహకులు రవి, నాగరాజు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర మరువలేనిది ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూలు, జనవరి 19 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర మరువలేనిదని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్లో జరిగిన జిల్లా స్థాయి జానపద కళాకారుల సత్కార కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర మరువ లేని దని కళాకారుల పాటల వల్లనే ప్రజలలో చైతన్యం వచ్చిందని, ఎంతటి వారినైనా కదిలించే శక్తి ఒక్క పాటకు, కళాకారులకు మాత్రమే ఉందని అన్నారు. ఎలాంటి కార్యక్రమమైన కళాకారుడు లేనిదే విజయ వంతం కాదని అలాంటి కళాకారులకు గత ప్రభుత్వంలో సరైన గుర్తింపు దక్క లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులకు పెద్దపీట వేస్తున్నారని,వారిని వివిధ సందర్భాల లో ఘనంగా సత్కరించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కళాకారులు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా ముఖ్యమంత్రి తో మాట్లాడి వాటిని పరిష్కరించడానికి తాను కృషి చేస్తానని, త్వరలోనే నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో కళాభవన్ నిర్మాణం కోసం సంబంధిత శాఖ మంత్రితో కలసి శంకుస్థాపన చేయబోతున్నానని అన్నారు. అనంతరం రాష్ట్ర కళాకారుల సంఘం తరఫున ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు మంగ శ్రీనివాస్ తో పాటు జిల్లాకు సంబంధించిన కళాకారులు, పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క సరళమ్మ లను దర్శించుకున్న





**-దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

తొగుట జనవరి 19 (ప్రజా జ్యోతి):

ఆసియ ఖండం లోని అతి పెద్ద జరిగే వన దేవతల జాతర అయినటువంటి భూపాలపల్లి జిల్లా లొ ఉండే మేడారం సమ్మక్క సరళమ్మ దేవతలను దర్శించుకున్న దుబ్బాక నియోజకవర్గం. ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు సమ్మక్క సరళమ్మ దేవత ల చల్లని చూపు తెలంగాణ ప్రజల పై ఉండాలని, వారి నియోజికవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని , సమ్మక్క సరళమ్మ కరుణ కటాక్షం వల్ల రేవంత్ అన్న ప్రభుత్వం లొ ప్రజలు సుభిక్షంగా సంతోషం గా ఉన్నారని, ప్రజల అందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని,త్వరలో అందరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇస్తున్నామని,తెలిపారు, ఈ కార్యక్రమం లో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ గారు,సిద్దిపేట జిల్లా అధికార ప్రతి నిధి బుచ్చి రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి ,కే. సాంబమూర్తి, సదశివ రెడ్డి లు దర్శించుకొన్నారు

## కసిరెడ్డి నారాయణరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రం

అబ్దుల్లా పూర్ మెట్టు జనవరి 19( ప్రజా జ్యోతి )

కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు, రైతు బిడ్డ విద్యావేత్త కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను బహుమతిగా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ జర్నలిస్టు నాయకులు చంద్రం. కసిరెడ్డి నారాయణరెడ్డి రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి సమాజ సేవలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.



# అంగరంగ వైభవంగా గట్టు మైసమ్మ జాతర


**-పాల్గొన్న మంత్రి కోమటి రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**ఘట్కేసర్, జనవరి 19 (ప్రజా జ్యోతి) :**





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల కేంద్రంలోని గట్టుమైసమ్మ జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారు జామునుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మొక్కుకుంటే కోర్కెలను తీర్చే దేవతగా పేరు పొందిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఘట్కేసర్ మున్సిపాలిటీ కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి బోనం కోళ్లు, పొట్టేలు బలి ఇచ్చి నైవేద్యాలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. దేవాలయ ప్రాంతం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. దేవతను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరగా, ఆలయ సిబ్బంది వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా గట్టు మైసమ్మ అమ్మవారిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకున్నారు. మైసమ్మ జాతరలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, కరోనాలాంటి మహమ్మారులు రాకుండా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేయబోతున్న తరుణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పథకాల అమలు జరగేలా ఆశీర్వదించమని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఘట్కేసర్ ప్రజల ఆరాధ్య దేవత గట్టు మైసమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ మైసమ్మ తల్లి చాలా శక్తి స్వరూపిణి, కోరిన కోరికలు తీర్చే దేవత అని ఇక్కడ అమ్మవారిని దర్శించుకొని ఏ కోరిక కోరిన అది నెరవేరుతుందని ఇక్కడి ప్రజల ప్రగాఢ నమ్మకం అన్నారు. ఈ గట్టు మైసమ్మ తల్లి ఇక్కడి ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఇక్కడ ప్రజలు స్నేహ భావంతో ప్రేమ ఆప్యాయతలతో మెలగాలని వర్షాలు కురిసి రైతుల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఈ గట్టు మైసమ్మ తల్లిని వేడుకున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఘట్కేసర్ పట్టణ ప్రజల ఆరాధ్య దైవం, కోరిన కోరికలు తీర్చే తల్లి శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజలు, విలీనం అయిన గ్రామప్రజలు, పరిశుద్ధ కార్మికులు, నాయకులు అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుదీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఫిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, ఆలయ







ఈఓ భాగ్య లక్ష్మి, సినీ దర్శకులు పోసాని మురళీకృష్ణ, ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవ రెడ్డి, షేక్ జహంగీర్, బండారి ఆంజనేయులు గౌడ్, బండారి శ్రీనివాస్ వసంత గౌడ్, చిలుకూరి హేమలత గోపాల్ రెడ్డి, బేతాళ నర్సింగ్ రావు, కో-ఆప్షన్ సభ్యులు సురేందర్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, రైతు సహకార సంఘం డైరెక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి గారు, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండాకాలం రాకముందే నీటి ఎద్దడి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య**

**-అరకొర మిషన్ భగీరథ నీరు 2వ వార్డులో ఇక్కట్లు**



**యాచారం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

ఎండాకాలం సమీపించకముందే ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పీ అంజయ్య అన్నారు. ఆదివారం కురుమిద్దలో రెండవ వార్డులో మిషన్ భగీరథ నీటి సరఫరాను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్డులో గత కొంతకాలంగా చాలీచాలని అరకొర మిషన్ భగీరథ నీటి సరఫరాతో మహిళలంతా మంచినీళ్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. బిందెడు నీళ్ళ కోసం మహిళలందరూ నల్లాల వద్ద గంటల తరబడి ఎదురు చూసిన నీళ్ళు రాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ అధికారులతో ఫోన్లో సంభాషించామని గ్రామపంచాయతీలో నిధులు లేవని అధికారులు పొంతనలేని సమాధానం చెబుతున్నారని అన్నారు. రెండు రోజుల్లో నీటి సమస్యను పరిష్కరించకపోతే మహిళలతో ఖాళీ బిందెల ప్రదర్శనతో ఆందోళనకు దిగుతామన్నారు.

## చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి రెండో ఆదివారం బోనాలు

**-కొమరవెల్లిలో మల్లన్న స్వామి మొదటి ఆదివారం బోనాలు**



**మొయినాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి)**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొమరవెల్లి మల్లన్న బోనాలు మొదటి ఆదివారం బోనాలు జరిగాయని రెండో ఆదివారం చిలుకూరులో ప్రతి సంవత్సరం జరుగుతాయని ఆలయ చైర్మన్ సంగేరిమల్లేష్ అన్నారు. కొమరవెల్లి లో ఏడు వారాలు చిలుకూరులో ఏడు వారాలు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున బోనాలు కూడా జరుగుతాయని దేవాలయ కమిటీ అధ్యక్షుడు అన్నారు, ఆదివారం బోనాలకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఘనంగా బోనాలు చేసుకున్నారని. వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా అన్ని వసతులు కల్పించామని ఆయన అన్నారు,అదేవిధంగా మిగతా ఆరు వారాలు కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దగ్గరుండి చూసుకుంటామని దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ అన్నారు , ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్ , కమిటీ సభ్యులు, యాదయ్య గౌడ్,కుమార్ గౌడ్ ,గౌర నరసింహ,మల్లేష్ గౌడ్,రాజేందర్ గౌడ్,బల్ రాజ్ ,సిద్దు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా దార్ల. శ్రీనివాసాచారి



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 19( ప్రజా జ్యోతి )

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం చింతలకుంట లోని ప్రభవి గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా నియమితులైన సీనియర్ హయత్ నగర్ కు చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ సీనియర్ జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస చారి కి తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గార్ల శ్రీనివాస చారి తన నియామకానికి కృషిచేసిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘట్కేసర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**-యాదగిరిగుట్ట వెళ్లొస్తున్న డీసీఎం వ్యాన్ బోల్తా**

**-పార్క్ చేసి ఉన్న 20కి పైగా ద్విచక్ర వాహనాలను ఢీ**

**-35 మందికి తీవ్ర గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం**



ఘట్కేసర్, జనవరి 19 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వరంగల్ హైవేపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో యాదగిరిగుట్ట వెళ్లి వస్తున్న డీసీఎం వ్యాన్ బోల్తా పడిన ఘటనలో 35 మందికి తీవ్ర గాయాలయ్యాయి అందులో ఇద్దరి పరిస్థితి విషమమంగా ఉందని సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ ఉప్పునూతల గ్రామానికి చెందిన 35 మంది శనివారం యాదగిరిగుట్టకి వెళ్లి తిరిగి ఆదివారం వస్తుండగా ఘట్కేసర్ వద్ద బ్రేకులు ఫెయిల్ అయ్యి గట్టు మైసమ్మ జాతర సందర్భంగా పార్క్ చేసి ఉన్న 20 కి పైగా ద్విచక్ర వాహనాలను ఢీకొట్టి ఒక్కసారిగా డీసీఎం వాహనం పల్టీ కొట్టి బోల్తా పడిందని, సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేసారుకోని క్షేతగాత్రులను ఘట్కేసర్ ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-1999-2000 విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**-25 ఏండ్ల తరువాత సిల్వర్ జూబ్లీ వేడుకలు**

మొయినాబాద్ జనవరి 19 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల పరిధిలో కనకమామిడి గ్రామ రెవెన్యూలో వ్యవసాయ క్షేత్రంలో సాయి గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. వారంతా పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక వేదిక మీదకు 8 మంది ఉపాధ్యాయులు మంది పూర్వ విద్యార్థులు 60 కలుసుకొని గురువులను పాదాభివందనం చేసుకొని పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు అనురాగలతో పంచుకున్నారు కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరం బ్యాచ్ చెందిన 10 తరగతి పూర్తి చేసి విద్యార్థుల బయటకు వెళ్లారు. 25 ఏళ్ల తర్వాత వారు ఒకే వేదిక మీద కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్నారు గత రెండు రోజులుగా శ్రమించి అందరినీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా చిన్న నాటి జ్ఞాపకాలను నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఒకరికొకరు కలుసుకొని అలింగ మనం చేసుకొని ఎలా ఉన్నావు ఆ రోజుల్లో అట్లా ఉండే... ఈ రోజు ఇట్లా అయ్యావా అనుకోని ఆశ్చర్యపోయే విధంగా అందర్నీ కూడా ఒక్కసారిగా చిన్ననాటి జ్ఞాపకాలు



యాది చేసుకుని కుటుంబ వివరాలు ఉద్యోగ ఉపాధి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు వారంతా రోజు అంత సరదాగా గడిపారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , పానగారి కుమార్,దామోదర్ రెడ్డి, వీర చారి, సుమన్ జి, బాలకృష్ణ, పందు రంగం, నర్సిములు, విశాల్ రెడ్డి,మీనా కుమారి, ఉమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర ప్రక్రియగా సంక్షేమ పథకాల అమలు

**-అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు వర్తింపు**

**-కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు, సీ.ఎస్ వెల్లడి**

**-ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చని స్పష్టీకరణ**

సంగారెడ్డి, జనవరి 19, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేయడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయా పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. వాటికి సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామంలో అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని అన్నారు. ఇంకనూ ఎవరైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం దరఖాస్తు చేసుకోనట్లయితే, అలాంటి వారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభలలో కూడా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలోనూ, మీసేవ కేంద్రాలల్లో ను, గ్రామ సభలోనూ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలిస్తూ, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం ఆయా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు లోను కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా రేషన్ కార్డులు, ఇతర పథకాల కోసం తెల్ల కాగితాలపై వచ్చిన దరఖాస్తును సైతం పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని వెల్లడించారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేసే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూనే వుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇటీవల జరిపించిన సామాజిక, ఆర్థిక సర్వేలోనూ రేషన్ కార్డులు అవసరం ఉన్న కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. తమకు ఆహార భద్రత కార్డు రాలేదని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి



కుటుంబానికి రేషన్ కార్డులు, ఇతర పథకాలు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునే వారి నుండి అర్జీలు స్వీకరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రులు, సీ.ఎస్ సూచించారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు తావు లేకుండా గ్రామ సభలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు భరోసా పథకానికి వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించడానికి నియమించిన విచారణ టీములు వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలని వీసీలో మంత్రులు ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, తహసీల్దార్లు సమన్వయంతో పని చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంట సాగు వివరాలు, తహసీల్దార్ల వద్ద నాల భూముల కన్వర్షన్ వివరాలు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అమలవుతుందని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల వివరాలను గ్రామసభలు నిర్వహించి గ్రామ సభలో చర్చిస్తామని, దరఖాస్తు చేసుకోని వారికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, పేదవాని సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు స్పష్టం చేశారు. గ్రామసభల వద్ద నీడ కోసం టెంట్, మంచి నీరు, కుర్చీలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో తప్పకుండా గ్రామ సభ నిర్వహించి ప్రతి రోజు మంత్రులకు, పై అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, డి ఏ ఓ శివప్రసాద్, డిపిఓ సాయి బాబా, హౌసింగ్ పీడీ చలపతిరావు, డి సి యస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.